ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం, ఫిబ్రవరి 19, 2026 పేజీలు:7

# ఆగమ్మై..అప్పులు భారమ్మై..




- -అగమ్యగోచరంగా అభ్యర్థుల పరిస్థితి
- -పార్టీల నుంచి భరోసా అందక
- -పోటాపోటీగా ఖర్చు
- -గెలిచిన వారి పరిస్థితి అంతే
- -కుటుంబాల్లో కంటతడి

నిజామాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)
: మున్సిపల్ ఎన్నికల పుణ్యామా అని... వందలాది కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. పోటీ కోసం చేసిన ఖర్చు తడిసి మోపడయ్యాయి. ఇప్పుడు అప్పులు తీర్చేదెలా..? అని ఓటమి చెందిన అభ్యర్థుల కుటుంబాల్లో తీవ్ర అంతర్మథనం నెలకొంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చాయని పోటీ చేస్తే..తీరా ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేసినా..గెలువకపోతిమి. ఉన్న ఆస్థులు,

-మిగతా 2లో..

## జిల్లాలోని పోలీస్ అధికారులతో
# నెలవారీ నేర సమీక్ష

- రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 18. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించిన ఆయన, ముఖ్యంగా తీవ్రమైన (గ్రేవ్) నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రజల భద్రతే మన ప్రధమ కర్తవ్యం" అని గుర్తు చేస్తూ, ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ జరిపి బాధితులకు పోలీసులు కొండంత అండగా నిలవాలని, సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరివే ఆలివ్' కార్యక్రమంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. పిపిటి ప్రజెంటేషన్ ద్వారా



-మిగతా 2లో..

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్




నిజామాబాద్ ప్రతినిధి, ప్రజజ్యోతి ఫిబ్రవరి 18 : ఆర్మూర్, నందిపేట్ మండల కేంద్రాలలో గల భవిత సెంటర్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంను తనిఖీ చేసి, నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేస్తూ, వారికి చాక్లెట్లు పంచి పెట్టారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపీ రూమ్, టాయిలెట్స్, ఆఫీసు గదితో

-మిగతా 2లో..

# ఆగమై... అప్పుల భారమై

బంగారం పాయే..అప్పుల కుప్పాయే..అంటూ చాలా కుటుంబాలు కుమిలి పోతున్నాయి.

అగమ్యగోచరంగా అభ్యర్థుల పరిస్థితి..

మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తాహతుకు మించి ఖర్చుపెట్టినా ఫలితం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితికి గురవుతున్నారు. ఉన్న ఆస్తులు పోయి అప్పుల పాలయ్యారు. చాలా మంది ఎన్నికల ఖర్చు కోసం తమ పొలాలు, ప్లాట్లు, ఇళ్లు, బంగారం కుదవ పెట్టి అప్పులు తీసుకున్నారు. మరికొందరైతే ఏకంగా ఆస్తులకు రిజిస్ట్?ట్రేషన్లే చేసి డబ్బులు తీసుకున్నారు. రూ. 50 లక్షల వరకు పైగా విలువ ఉన్న ప్లాటును, పొలాన్ని కేవలం రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల లోపే తీసుకొని సేల్ డీడ్‌లు చేయించిన సంఘటనలు ఉన్నాయి. మరికొందరు తమకు నమ్మకం ఉన్న వారి దగ్గర, తమ బంధువుల వద్ద రూ. లక్షల్లో అప్పులు తెచ్చి ఖర్చు పెట్టారు. తీరా ఫలితాలు విరుద్ధంగా రావడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

పార్టీల నుంచి భరోసా అందక..

ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న అభ్యర్థులకు వారివారి ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పెద్దల నుంచి పెద్దగా ధైర్యం, భరోసా కూడా లేకపోవడంతో ఇంకా ఆందోళనకు గురవుతున్నారు.

పోటాపోటీగా ఖర్చు...

జిల్లాకేంద్రంలోని పలు వార్డులు, జిల్లాలో పట్టణాలకు దగ్గరగా ఉన్న వార్డులు, రాజకీయంగా పలుకుబడి ఉన్న వార్డుల్లో, పట్టణాల్లో ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో చాలా మంది అభ్యర్థులు పోటీ పడి ఖర్చు చేశారు. చాలా మంది అభ్యర్థులు రూ. 30 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు, మరికొందరు రూ. 60 లక్షల నుంచి రూ. కోటికి పైగా ఇలా ఇంతకంటే ఎక్కువే ఖర్చు పెట్టి ఓడిపోయారు. మరికొందరు అధికంగా ఖర్చు చేసి గెలుపొందారు.

ప్రధాన పార్టీల్లో పోటాపోటీ....

ప్రధాన రాజకీయ పక్షాలకు చెందిన పలువురు అభ్యర్థులు వ్యయం చేయడానికి పోటీ పడ్డారు. ఎక్కువ ఖర్చు పెట్టగలిగే సత్తా ఉన్న నాయకులకే పార్టీలు టికెట్లను కేటాయిస్తామని తెల్చి చెప్పారు. మున్సిపల్ ఎన్నికల గెలుపొందాలంటే అంగబలం, అర్థబలం ఉంటేనే విజయం వరిస్తుందన్న కారణంతో పార్టీలు సైతం అటువంటి అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేశారు. దీంతో పోటీలో నిలిచిన పార్టీ అభ్యర్థులకు వ్యయభారం తప్పలేదు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీల్లో సైతం వ్యయం వ్యవహారంలో అదేతీరు చోటుచేసుకుంది.. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోటీపడి ఖర్చులు పెట్టడానికి పలు పట్టణాలు, వార్డుల్లో ప్రయత్నించారు. మున్సిపల్ చైర్మన, వైస్ చైర్మన పదవిపై ఆశతో పోటీలో ఉంటున్న పలువురు అభ్యర్థులు వ్యయభారం మోశారు. ప్రత్యర్థులకు ధీటుగా అర్థబలం, అంగబలం ఉపయో గించి పలు స్థానాల్లో అభ్యర్థులు పోటికి దిగారు.

గెలిచిన వారి పరిస్థితి అంతే...

ఓడిపోయిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్ల పరిస్థితే కాదు..రూ. లక్షలు పెట్టి గెలిచిన మున్సిపల్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, వార్డు కౌన్సిలర్ల పరిస్థితి కూడా దయనీయంగానే తయారైంది. రూ. లక్షలు పెట్టి గెలిచాం.. ఈ అప్పులు ఎలా తీర్చాలో ఏం చేద్దామన్న ఆలోచనలో చాలా మంది గెలిచిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు తలలు పట్టుకుంటున్నారు. ఏదిఏమైనా మున్సిపల్ ఎన్నికలు చాలా కుటుంబాలను ఆర్థికంగా, మానసికం గా కోలుకోలేకుండా చేశాయన్న అభిప్రాయాలున్నాయి.

కుటుంబాల్లో కంటతడి..

గెలుస్తామన్న నమ్మకంతో ఉన్న ఆస్తులు తాకట్టు పెట్టి లక్షల రూపాయలు ఖర్చు పెట్టినా గెలవకపోవడంతో చాలామంది ఓడిపోయిన అభ్యర్థులు, వారి కుటుంబాలు ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోలేకపోతున్నాయి. పైసలు తీసుకుండ్రు...తాగిండ్రు...తిన్నరు..మమ్మల్ని మోసం చేసిండ్రు.. ఈ అప్పులు ఎట్లా తీర్చాలో... అంటూ చాలా కుటుంబాలు కంటతడి పెడుతున్నాయి. బంధువులు వచ్చి ధైర్యం చెబుతూ ఓదారుస్తున్న పరిస్థితి చాలా కుటుంబాల్లో కనబడుతోంది.

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న భవిత సెంటర్ ను సందర్శించారు. పనులను వేగంగా, నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాంపు వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

### జిల్లాలోని పోలీస్ అధికారులతో

# నెలవారీ నేర సమీక్ష



ప్రమాద పరిస్థితులను సమీక్షించిన ఆయన, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 'బ్లాక్ స్పాట్‌లను' గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారులకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడమే కాకుండా, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి హైవే అథారిటీ ఛ పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకుని సరిదిద్దాలన్నారు. ప్రతిరోజూ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ మరియు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతూ, బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది 'పోలీలోన్ డివైస్' ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యంగా దొంగతనాలు జరగకుండా రాత్రి గస్తీని మరియు బీట్లను ముమ్మరం చేయాలని, ప్రజలకు దొంగతనల నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీ) సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత, ఆర్థిక నేరాలు మరియు సైబర్ మోసాల పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యపరచాలన్నారు. ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కలిగేలా పారదర్శక సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

రానున్న రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి ప్రజలకు సూచించారు

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పగటిపూట ఇంట్లో చోరీ



### బీరువా పగులగొట్టి రూ.70 వేలు అపహరణ

**నిజామాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**

మోపాల్ మండలంలోని కల్పోల్ గ్రామంలో పగటిపూట జరిగిన ఇంటి చోరీ కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి నగదు అపహరించిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.

ఫిర్యాదుదారు రత్నావత్ కృష్ణ (తండ్రి మురారి) తెలిపిన వివరాల ప్రకారం... ఫిబ్రవరి 17న ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేసుకుని నిజామాబాద్ వెళ్లారు. సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా ఇంటి కిటికీకి అమర్చిన ఇనుప జాలి కోసి ఉండటాన్ని గమనించారు.

ఇంట్లోకి ప్రవేశించి పరిశీలించగా బీరువా తాళం పగులగొట్టి ఉంది, అందులో ఉంచిన రూ.70,000 నగదు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి దొంగతనం చేసినట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన నిందితులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# మతి స్థిమితం లేకుండా ఇంటి నుంచి వెళ్లిన ఈమె ఆచూకీ తెలుపగలరు

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 18

ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన మహిళ పేరు మోచే బాలమణి అలియాస్ జమున, w/o నడ్పి సాయిలు వయసు: 44, కులం: ముదిరాజ్ , అను ఆమె గత రెండు నెల నుండి మతిస్థిమితం బాధపడున్నది అయితే తేదీ 17. 02.2026 నాడు రాత్రి 10 :00 సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయింది తను ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు మెరూను రంగు నైట్టి ధరించి ఉన్నది తన ఎత్తు అందాజా 5.0 ఫీట్స్ కలదు.

ఎవరైనా ఈ మహిళ యొక్క ఆచూకీ తెలిసినట్లయితే కింది ఫోన్ నంబర్లకు తెలియజేయగలరు

ఇందల్వాయి పోలీస్ స్టేషన్: 8712659744

ఇందల్వాయి

ఎస్సై:8712659854

డిచ్పల్లి సర్కిల్ సిఐ: 8712659851



# మేము ఏ చర్చకైనా సిద్ధం... సమయం చెప్పండి!

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల పోదాం. ఎవరి సత్తా ఏందో తెలుస్తుంది బిజెపి కండువా కప్పుకోంగానే హిందువులు కాదు.. మేము కూడా హిందువులమే

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం పండ్ల రాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేము ఏ చర్చ కైనా సిద్ధమని సమయం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికలలో రమణారెడ్డి పోటీ చేసినప్పుడు ఆయన ఆస్తులు ఎంత? సంవత్సరానికి 4,91,000 ఐటీ రిటర్న్ కట్టే నాయకునివి కామారెడ్డి అభివృద్ధికి నువ్వు 150 కోట్ల రూపాయలతో సొంతంగా అభివృద్ధి చేస్తానని ఎలా హామీ ఇచ్చావు, 150 కోట్లు ఎక్కడి నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తావు, శిశు మందిర్ పాఠశాలకు సంబంధించిన భూమిని పాఠశాల యాజమాన్యానికి బదిలీ చేయాల్సిందే ఉండగా అందులో రెండు ఎకరాలు పాఠశాలకే లీజుకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు, నీకు చేతకాకపోతే ఇంట్లో కూర్చో. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి షబ్బీర్ అలీ చేసిన సేవలు ఇప్పటికీ కళ్ళ ముందు కనిపిస్తున్నాయి, తెలంగాణలో ఎక్కడ లేని విధంగా డైరీ కాలేజీ, మల్లన్న గుట్ట వద్ద కామారెడ్డికి మంచినీళ్లు అందించే పెద్ద ప్రాజెక్టు, ఇందిరాగాంధీ స్టేడియం, మరెన్నో నిధులు తీసుకొచ్చి



కామారెడ్డి అభివృద్ధి పథంలో నడిపించాడు, నీవు ఎమ్మెల్యేగా గెలిచి 26 నెలలవుతున్న నువ్వు కామారెడ్డికి చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు, ఉమ్మడి జిల్లాలో నీవు జడ్పీ చైర్మన్ గా ఉండి కామారెడ్డికి నిధులు తీసుకువచ్చింది ఏమైనా ఉందా, ఉంటే చూపించు అని ప్రశ్నించారు. కామారెడ్డి పట్టణంలో వైశ్యుల వ్యాపారాలు రోజు రోజుకు దెబ్బ తింటున్న మార్వాడీ ల గురించి ఎందుకు మాట్లాడడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా ఆలోచించుకొని మా నాయకుడు పై అనుచిత వ్యాఖ్యలుచేస్తేతిరగబడేసమయంఆసన్నమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, ఎన్ఎస్ యుఏ నియోజకవర్గ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మండల అధ్యక్షులు రమేష్, నౌసిలాల్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి దివ్యాంగుల అథ్లెటిక్ పోటీలలో మెరిసిన కామారెడ్డి విద్యార్థులు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

హైదరాబాద్ నగరంలోని దోమలగూడ పీడీ గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల అథ్లెటిక్ పోటీలలో కామారెడ్డి జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా ప్రతిష్ఠను రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు. క్రీడా రంగంలో తమ సత్తాను చాటుతూ పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి పతకాలు, ట్రోఫీలు అందుకున్నారు.

రెండు విభాగాల్లో అద్భుత ప్రదర్శన

అండర్--14 మరియు అండర్--19 విభాగాల్లో నిర్వహించిన 50 మీటర్ల పరుగు పందెం, డిస్కస్ త్రో, జిగ్‌జాగ్ వాకింగ్, మ్యూజికల్ చైర్ వంటి విభిన్న క్రీడా విభాగాల్లో కామారెడ్డి జిల్లా నుండి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 12 మంది కప్పులు కైవసం చేసుకోవడం విశేషం. పలువురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

జై కృత, పి. రితీష్, జీ. రితీష్, పూజిత, సాకేత్, రిషిక, భాను ఉదయ్, సోను, నియా తదితర విద్యార్థులు తమ పట్టుదల, కృషి, నైపుణ్యంతో విజేతలుగా నిలిచారు. "దివ్యాంగులు దేనికి తీసుపోము" అని నిరూపిస్తూ వారు ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.

గౌరవప్రదంగా బహుమతుల ప్రదానం

విజేతలకు రాష్ట్ర విద్యాశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ గారు మరియు జెడి మేడం చేతుల మీదుగా ట్రోఫీలు, బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల అభినందనలు

కామారెడ్డి జిల్లా ప్రత్యేక ఉపాధ్యాయురాలు సారిక, భక్తమాల మరియు ఉపాధ్యాయుల బృందం గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.



క్రమశిక్షణ, నిరంతర సాధన, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

జిల్లా గర్వకారణం

రాష్ట్రస్థాయిలో 12 కప్పులు సాధించడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా మారింది. ఈ విజయంతో జిల్లా క్రీడారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. దివ్యాంగ విద్యార్థుల ఆత్మస్థైర్యం, పట్టుదల సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ కామారెడ్డి విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని జిల్లావాసులు ఆకాంక్షిస్తున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులకు ఆదేశించారు.బుధవారం పట్టణంలోని బుర్ర మత్తడి ఫిల్టర్ బెడ్లను సందర్శించారు,తగు చర్యల గురించి మున్సిపల్ కమిషనర్,ఏఈ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాబోవు వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని బుర్ర ముత్తడి వద్ద మరో మూడు కొత్త బోర్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు బుర్ర మత్తడి వద్ద పరిశుభ్రత పాటించాలని,ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా అధికారులు చొరవ చూపాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ఏఈ వేణు ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ కాల్ల గణేష్,భాస్కర్గౌడ్గడ్డమీదమహేష్ ,అంజద్ ,లడ్డు ,భూపతి ,గంగాధర్ ,వాజిద్, లోలం శ్రీనివాస్ జెర్సీ నర్సింహులు మామిడి లక్ష్మణ్ ,లలిత, బబ్లు , మాజీద్ ,జావేద్ యూనుస్, సిద్దిఖ్,గ్యార సాయిలు, మన్సూర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# గ్రామ సంఘం తరపున సర్పంచికి సన్మానం



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 18 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలం అంతం పల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వలకొండ మంజుల సంజీవరెడ్డిని, పాలకవర్గం సభ్యులు లను గ్రామ సంఘం తరపున సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సంఘం అధ్యక్షురాలు పుల్లూరు సావిత్రి, ఉపాధ్యక్షురాలు వినోద, కార్యదర్శి గజ్జల రజిత, కోశాధికారి గంగమని, సహాయకురాలు యాదమ్మ, సీసీ స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడాలు ఎంపిక



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 18. (ప్రజాజ్యోతి)**

పాల్వంచ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు తమ పాఠశాల నుండి విద్యార్థులు వెళ్తున్నట్లు హెచ్ఎంపి. గోవర్ధన్ రెడ్డీ తెల్పారు. ఖో ఖో లో బాలురు, బాలికల జట్టు, అథ్లెటిక్ లో బాలురు గురువారం కామారెడ్డి నుండి బయలుదేరి వెళ్తున్నట్లు తెల్పారు. పాఠశాల పిడి అతీక్ ను అభినందించారు..

# ఇస్రో విసిట్‌కు ఎంపికైన హారిక కు ఘనంగా సన్మానం

**సన్మానం చేసిన ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి**

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18**

బీబీపేట మండలం లోని జనగామ గ్రామంలో ఇస్రో విసిటింగ్ కు ఎంపికైన జనగామ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదివే తిర్పల్లి హారికను ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మాయగారి సుభాష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ హారిక బాగా చదివి ఇంకా ఉన్నత శిఖరాలు ఎదిగి మన గ్రామానికి అత్యున్నత పేరు తీసుకురావాలని వారు కోరారు. మరియు హారిక లాంటి విద్యార్థులు తమ టాలెంట్ ను పెంపొందించుకొని మంచి ఉన్నత హోదాలో ఎదగాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సర్పంచ్ మట్ట శ్రీనివాస్, చాట్ల బాబు, నీల స్వామి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



## కామారెడ్డి మండల సర్పంచ్‌లకు ఘనంగా రెండో రోజు శిక్షణ కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ । ఫిబ్రవరి 18 । ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుని ఉత్సాహంగా కొనసాగింది. గ్రామ పాలనలో పారదర్శకత, సమర్థత, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణను చేపట్టారు.
ఈ కార్యక్రమానికి సదాశివనగర్ ఎంపీడీవో, తాడ్వాయి ఎంపీడీవో, లింగంపేట్ ఎంపీఓలు ముఖ్య అతిథులుగా హాజరై సర్పంచ్‌లకు సమగ్ర మార్గనిర్దేశనం చేశారు. గ్రామ పంచాయతీల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజలకు బాధ్యతాయుత సేవలందించడం అత్యంత ముఖ్యమని అధికారులు వివరించారు.కామారెడ్డి మండలానికి చెందిన మొత్తం 14 మంది సర్పంచ్‌లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు, ప్రత్యేక గ్రాంట్లు, పథకాల కేటాయింపులు మరియు వాటి వినియోగ విధానంపై విపులంగా వివరించారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ఆన్‌లైన్ లెక్కల నిర్వహణ, ఆడిట్ విధానం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.

**అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి**
గ్రామాల్లో త్రాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, గ్రామ రహదారులు, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి వంటి కీలక అంశాలపై సర్పంచ్‌లు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ, ప్రజల అభిప్రాయాలను గౌరవించడం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జి పి డి పి) రూపకల్పన వంటి అంశాలను కూడా వివరించారు.అలాగే సంక్షేమ పథకాల అర్హుల ఎంపికలో న్యాయం, వివక్ష



రహిత విధానం పాటించాలని అధికారులు సూచించారు. ప్రజల సమస్యలను స్వీకరించి తక్షణమే స్పందించే విధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.

**గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందడుగు**
గ్రామ స్థాయిలో శాశ్వత అభివృద్ధి సాధించాలంటే సర్పంచ్‌లు చురుకుగా వ్యవహరించాలని, అధికారులతో సమన్వయం పెంచుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని పొందాలని అధికారులు పిలుపునిచ్చారు.
సర్పంచ్‌లు మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరమైందని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.గ్రామ పరిపాలనలో నాణ్యతను పెంచే దిశగా ఇలాంటి శిక్షణలు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## అంగరంగ వైభవంగా త్రిలింగ రామేశ్వర రథోత్సవం



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి);**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూర్ గ్రామంలో గల మహామన్విత పుణ్యక్షేత్రమైన త్రిలింగ రామేశ్వర ఆలయంలో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వేకువ జామున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి ఆలయం వద్దనుంచి గ్రామ శివారులో గల పోచమ్మ ఆలయం వరకు కన్నుల పండువగా రథంను ఊరేగించారు.ఈ రథోత్సవంను వీక్షించేందుకు గ్రామస్థులతో పాటు,మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఆలయం వద్ద జెండాను ధ్వజరోహనం చేసి పూర్ణహుతిని నిర్వహించి శివరాత్రి ఉత్సవాలను ముగించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ గ్రామ సర్పంచ్ భూమయాదాగౌడ్, అక్కంపల్లి సర్పంచ్ వెంకాగౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీలకు ఆధునిక ఫర్నిచర్ పంపిణీ

**- తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు**

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 18. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న దాత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మరో విశిష్ట సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ సుభాష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తన సొంత ఖర్చుతో ప్రతి గ్రామ పంచాయతీకి సుమారు రూ.2 లక్షల విలువైన ఆధునిక ఆఫీస్ ఫర్నిచర్‌ను అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు తగిన వసతులు అవసరమని భావించిన సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారనీ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది కార్యాలయాల్లో సౌకర్యవంతంగా పనిచేయడానికి అవసరమైన టేబుళ్లు, కుర్చీలు వంటి సామగ్రిని అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 19 - 02 - 2026, గురువారం రోజున మొదటి విడతగా సుమారు 50 నుండి 60 గ్రామ పంచాయతీలకు ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయాల రూపురేఖలు మారి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని



మరోసారి చాటుకుంటూ, ప్రజాసేవే పరమావధిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సుభాష్ రెడ్డి ని స్థానిక ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారనీ తెలిపారు. ఇకపై నియోజకవర్గ అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాదాత, సామాజిక సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబీపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, అశోక్ గౌడ్, చాట్ల బాబు, సిద్ధ రాంరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎల్ఈడి లైట్లు ఏర్పాటు

**-గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్**

**రామారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి గ్రామంలోని ప్రధాన చౌరస్తాలు రతల గైన్, బస్టాండ్ ప్రాంతంలోని శివాజీ విగ్రహం, బండ కొమ్ము, గ్రామంలోని వివిధ ప్రధాన కూడలలో విద్యుత్తు ఎల్ఈడి లైట్లు బిగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ప్రియాంక సాయి బాబా, హరీష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



## ఇస్రోజీవాడిలో లోకోటి చందర్ సంస్మరణ సభ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో లోకోటి చందర్ అలియాస్ పడకల స్వామి సంస్మరణ సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని స్థానిక కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, పాత స్నేహితులు, అనుచరులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభా ప్రాంగణం చందర్ చిత్రపటాలతో, పూలదండలతో అలంకరించబడింది. ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులు అర్పించారు.

**కుమారుడు రమేష్ భావోద్వేగ ప్రసంగం**
ఈ సందర్భంగా చందర్ కుమారుడు లోకోటి రమేష్ మాట్లాడుతూనే భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా దండకారణ్యంలో జీవనం సాగించిందని ఆయన గుర్తుచేశారు. "మా తండ్రి నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు నిలబడ్డారు. , ఆయన పెట్టిన అన్నమే నాకు జీవనాధారం. ఆయన జీవితం ఒక పోరాట గాథ" అని రమేష్ అన్నారు.తన తండ్రి మరణం గురించి మాట్లాడుతూ, అది ఎన్కౌంటర్ కాదని,భూటకపు ఎన్కౌంటర్ అని ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తన తండ్రి త్యాగాన్ని గ్రామం, సమాజం ఎప్పటికీ మరిచిపోదని పేర్కొన్నారు.

**ఉద్యమాలపై ఆలోచన అవసరం**
సభలో పలువురు ప్రసంగిస్తూ, గతంలో వేలాది కుటుంబాలు, విప్లవకారులు, ఉద్యమ సానుభూతిపరులు ఒక భావజాలం కోసం పోరాడారని గుర్తుచేశారు. అయితే కాలం మారుతున్న కొద్దీ ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. "15--20 సంవత్సరాలు గడిచినా ఉద్యమాల ఫలితాలపై ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాస్తవాలకు దగ్గరగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యం కావాలి" అని కొందరు వక్తలు అభిప్రాయపడ్డారు.

**గ్రామస్థుల స్మృతులు**
గ్రామ పెద్దలు మాట్లాడుతూ, చందర్ వ్యక్తిత్వం, ధైర్యసాహసాలు, కష్టకాలంలో చూపిన సహాయం గురించి గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సమస్యలపై ఆయన చూపిన చొరవను ప్రశంసించారు. యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించారు.
కార్యక్రమం ముగింపులో రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు గ్రామస్థులు ధైర్యం చెప్పారు.
ఇస్రోజీవాడి గ్రామంలో శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ సంస్మరణ సభ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామ చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచే ఈ కార్యక్రమం భావోద్వేగపూరిత వాతావరణంలో ముగిసింది.



# తాసిల్దార్ కార్యాలయంలో పనులు జాప్యం

- కార్యాలయం ముందు బాధితుల నిరసన
- అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలి
-పనిచేయని అధికారులు మాకెందుకు..?
-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ తాసిల్దార్..?
- సొంత పనుల కోసం సమయం కేటాయింపు
- ప్రజల పనులు గాలికి వత్తాసు పలుకుతున్న భర్త
-ఆ కార్యాలయంలో భర్త పెత్తనం



**మాచారెడ్డి ఫిబ్రవరి 18.(ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల తాసిల్దార్ కార్యాలయంలో వింత ధోరణి ఆ కార్యాలయంలో పనులు కావాలంటే కాలయాపన తట్టుకోవాల్సిందే.. ఎందుకంటే బాధితులు ఆవేదన తక్షణం పనులు కావు అవసరముండి పనులు కావాలంటే ఎవరి నుండి అయినా ఫోన్ చేయించాలి లేదా పైరవీలు మాత్రం ఇక్కడ పనిచేస్తాయి..? ఆ తహసిల్దార్ మాత్రం బాధితులకు సమయానికి పనులు చేయరు. వాస్తవానికి తాసిల్దార్ కార్యాలయానికి ఎంతోమంది తమ తమ అవసరాల నిమిత్తం వ్యక్తిగత కారణాలు లేదా ఉద్యోగరీత్యా, విద్య పరంగా, ఆదాయ, కుల ధృవీకరణ, మరెన్నో రకాల అనుమతులు తీసుకోవాలని కార్యాలయానికి రావడం సహజం. అయితే ఇక్కడ మాత్రం ఇలాంటి పనులు జరగాలంటే కాలయాపన జరగాల్సిందే ఎందుకంటే పనులు కావు వెయిట్ చేయాల్సిందే ఏమైనా మాట్లాడితే నీకేం అవసరం వెయిట్ చేయండి. చేస్తాం మేమున్నది ఎందుకు పనిచేయడానికి కాస్త టైమ్ పడతది ఆగండి అంటారు వెళ్లిపోతారు.? పనులు మాత్రం జరగవు మళ్లీ తిరిగి ఇదే మరుసటి రోజు కూడా ఇదే తతంగం ఇలాంటి సందర్భం చాలామంది బాధితులకు విరక్తి కలిగింది. అలాంటి ఓ బాధితుడు ఏకంగా కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఎమ్మార్వో కార్యాలయం లో సుమారుగా పది రోజుల క్రితం నాలా కన్వర్షన్ గురించి గజ్యా నాయక్ తండా చౌరస్తా వాసి చింతల బుచ్చిరెడ్డి తన సొంత నాలుగు గుంటల నర భూమి నాలా కన్వర్షన్ అప్లై చేసుకోవడం జరిగింది. తాను అప్లై చేసుకున్న డాక్యుమెంట్లు సరిగ్గా లేవంటూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిపించుకుంటుందని గురువారం తాసిల్దార్ ను మధ్యాహ్నం బాధితులు నిలదీయగా భోజనం చేసిన తర్వాత పని చేస్తానని సెలవిచ్చారు. తదుపరి మాట మార్చారు.సమయపాలన పాటించని తాసిల్దార్ మధ్యాహ్నం మూడు గంటలకే కార్యాలయం నుండి వెళ్లిపోవడం జరిగింది.

**కార్యాలయం లో తన భర్త పెత్తనం...?**

ఈ విషయం ఇలా ఉండగా ఆ తాసిల్దార్ అలా అలసత్వం వహిస్తున్న తరుణంలో ఆమె భర్త ఆమెతో పాటు డైలీ కార్యాలయం రావడం ఇక్కడ బాధితుల సమస్యలపై జోక్యం చేసుకోవడం ఈయన పెత్తనం ఎందుకో మరి..? ఏమైనా మ్యామ్యాలు అందిస్తే అధికారి పనిచేస్తారేమో..? అనే అనుమానాలు సర్వత్రం వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వాటి సమస్యలపై తాసిల్దార్ భర్త ఆధిపత్యం చెలాయిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు రైతు వంటకాల రాజిరెడ్డి తన పిల్లల చదువుల నిమిత్తం కులం సర్టిఫికెట్ కోసం వారం రోజులుగా తిరుగుతున్న స్పందించడం లేదు మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు బాధితులు నిరసన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి తాసిల్దార్ లపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులను వారి సమస్యలను తక్షణమే తీర్చాలని కోరారు.

## కెరీర్ గైడన్స్ మరియు మోటివేషన్




**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి లోని జిల్లా పరిషత్ పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పైన, మోటివేషన్ క్లాస్ నిర్వహించిన ట్లు ఏం ఈ ఓ ఆంధ్రయ్య తెలిపారు.సైకాలాజిస్ట్ శ్రీ హరి చే ఇప్పించడం జరిగిందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ తో పాటు, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల ఉంచుకోవలసిన విలువల గురించి, గొప్ప చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో రావాలని కోరుతూ, పిల్లలను తన మాటల ద్వారా మరియు చిన్న చిన్న గేమ్స్ పెడుతూ పిల్లల్ని మంత్రముగ్ధుల్ని చేసి పిల్లల మనసుల చురగొన్నారు, ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్, బంతిలాల్, రాజు, నగేష్, మధుబాబు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కామారెడ్డిలో 'సంచార జాతులు -- సమగ్ర సర్వే'

# పుస్తకావిష్కరణ



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన "సంచార జాతులు -- సమగ్ర సర్వే" పుస్తకాన్ని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అఖిల భారత సామాజిక సమరసతా కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ, బ్రిటిష్ కాలం నాటి 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' సంచార జాతుల పతనానికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రక్షణలో, సంస్కృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన ఈ జాతుల స్థితిగతులు ప్రస్తుతం దుర్భరంగా ఉన్నాయని పేర్కొన్నారు. 50 మంది కార్యకర్తలు తెలంగాణలోని 33 సంచార జాతులకు చెందిన 1450 కుటుంబాలను (సుమారు 7,000 మందిని) నేరుగా కలిసి ఈ నివేదికను రూపొందించారు.సంచార జాతుల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలని, భూమి లేని వారికి భూములు కేటాయించి పక్కా ఇళ్లు నిర్మించాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీని సరళీకరించాలని, స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతరించిపోతున్న వారి కళలను, సంప్రదాయాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని సూచించారు.ఈ పుస్తకం ప్రస్తుతం అమెజాన్ (ూఎ్ఖఓశీఅ) లో అందుబాటులో ఉంది. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక ప్రతినిధులు బాల్ రాజ్ గౌడ్, బొడ్డు శంకర్, అమృత రాజేందర్, రవళి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డి గ్రామంలో బాలింతలు, గర్భిణీలకు హౌస్ విజిట్

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ తనిఖీ ఆరోగ్య, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి




**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలో బాలింతలు మరియు గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర హౌస్ విజిట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ నేతృత్వం వహించారు.గ్రామంలోని పలువురు గర్భిణీలు, బాలింతల ఇళ్లకు ప్రత్యక్షంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను వివరంగా తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, సమయానికి వైద్య పరీక్షలు, టీకాలు, విశ్రాంతి అవసరం వంటి అంశాలపై సమగ్ర సలహాలు అందించారు. బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత, శిశువుకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాల్సిన అవసరం, ఆరు నెలల వరకు శిశువుకి ఎలాంటి ఆహారం తీసుకోవద్దు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరు నెలల తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ శుభ్రత, శిశు సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యురాలు లక్ష్మి గారు, అంగన్వాడీ టీచర్లు సునీత, లత, నిర్మల, స్వరూప, రాజమణి పాల్గొని గ్రామస్తులతో మమేకమయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పౌష్టికాహార పథకాలు, గర్భిణీ స్త్రీలకు అందించే అదనపు పోషకాహార పంపిణీ, శిశు సంరక్షణ సేవలపై వివరించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, హాజరు నమోదులు, పిల్లల బరువుల నమోదు పత్రాలు, పోషకాహార నిల్వలు, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు.

బాలింతలు, గర్భిణీల ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రతి కుటుంబం అంగన్వాడీ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూపర్వైజర్ పద్మజ గారు కోరారు. ఈ హౌస్ విజిట్ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి చైతన్యాన్ని తీసుకువచ్చిందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

### డిఎంహెచ్వో డాక్టర్ విద్య

**రామారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి ప్రభుత్వ దవాఖాన ను ఆకస్మాత్తుగా తనికి చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ విద్యా బుధవారం ఆసుపత్రి యొక్క రికార్డులు, రిజిస్టార్లు, స్టోర్ రూమ్, లేబర్ రూమ్,ల్యాబ్ రూమ్,లను పరిశీలించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ దవాఖానకు వచ్చిన ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఎలాంటి అసౌకార్యం లేకుండా ఎప్పటికీ అప్పుడు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సురేష్ కు సూదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రామ్ రెడ్డి ,ఎపిడమలజిస్ట్ డాక్టర్ మౌనిక, డిపీ ఎం ఓ పద్మజ, ఎచ్ ఈ భీమ్, సూపర్ వైసార్ జానకమ్మ, దోమల శ్రీధర్,ఫార్మసిస్ట్ రాజు, స్టాఫ్ నర్స్ రేణుకా, వైద్య సిబ్బంది పాగొన్నారు.






# క్యాసం పల్లి గ్రామంలో బాల్య వివాహాల నివారణకు రథయాత్ర

## చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక అవగాహన రథయాత్రను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ తెలిపారు. రథయాత్రలో గ్రామ వీధులలో ప్రచార రథం ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టంగా తెలియజేశారు. చట్ట ప్రకారం శిక్షలు ఆడపిల్లలకు 18 సంవత్సరాల లోపుమగపిల్లలకు 21 సంవత్సరాల లోపు వివాహాలు జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహం నిర్వహించిన తల్లిదండ్రులు, మధ్యవర్తులు, పురోహితులు మరియు కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ చట్టపరంగా బాధ్యులవుతారని తెలిపారు. ఇలాంటి వివాహాలు నిర్వహిస్తే రూ. 1 లక్ష జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని స్పష్టం చేశారు.



**సమిష్టి బాధ్యత**

సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, “బాల్య వివాహాలు చిన్నారుల చదువుకు, ఆరోగ్యానికి, భవిష్యత్తుకు తీవ్ర ఆటంకం కలిగిస్తాయి. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యపై దృష్టి పెట్టాలి. గ్రామం మొత్తం కలిసి బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి” అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాలు మరియు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు. గ్రామంలో ఇకపై బాల్య వివాహాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

# కామారెడ్డి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ పాలన అధికారులు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పాలన అధికారులు (జీపీఓలు) కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. గ్రామ పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న అడ్డంకులు, సిబ్బంది కొరత, కార్యాలయ వసతులు, ఇతర పరిపాలనా అంశాలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జీపీఓలు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే అధికారులకు సరైన మౌలిక వసతులు, అవసరమైన సిబ్బంది, కార్యాలయ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. జీపీఓల విజ్ఞప్తులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, గ్రామస్థాయి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధిలో జీపీఓల పాత్ర కీలకమని పేర్కొంటూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు.



ఈ సమావేశం గ్రామ పరిపాలనను మరింత బలోపేతం చేసే దిశగా 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల కుటుంబాలకి ఉద్యోగం కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు ఉపయోగపడుతుందని, జీపీఓల సమస్యలపై సానుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పాల్గొన్న అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపొస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# మహిళా, శిశు, వయోవృద్ధుల, సంరక్షణ కొరకు శిక్షణ



**ధర్పల్లి :ఫిబ్రవరి/ 18 ( ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రము లోని ఆదర్శ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో -- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా--శిశు--వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా డిచిపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని దర్పల్లి మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్, ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి హాజరై సమాజంలో కొనసాగుతున్న లింగ వివక్షతపై మాట్లాడారు. బాలురు--బాలికల మధ్య సమానత్వం అవసరాన్ని వివరించి, భవిష్యత్‌లో సమ సమాజ నిర్మాణంలో బాలుర పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అలాగే బేటి బచావో -- బేటి పడావో కార్యక్రమ లక్ష్యాలను వివరించి, లింగ వివక్షత నిర్మూలనలో యువత భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్ ట్రైనర్ అపర్ణ విద్యార్థులకు పిల్లల హక్కులు, భవిష్యత్ మార్గ సూత్రాలు, పబ్లిక్ స్పీకింగ్, కెపాసిటీ బిల్డింగ్, జెండర్ ఈక్వాలిటీ, పోక్సో చట్టం పరిచయం, పర్సనాలిటీ డెవలప్మెంట్, బై స్టాండర్ ఇంటర్వెన్షన్, టైమ్ మేనేజ్‌మెంట్, గోల్ సెట్టింగ్, సాఫ్ట్ స్కిల్స్, మహిళ సాధికారత వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలురు--బాలికల మధ్య సమాన హక్కులు, పరస్పర గౌరవం , అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు, బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరిత, బుజ్జి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది సౌమ్య, పుష్ప, కవిత పాల్గొన్నారు.



# కామారెడ్డిలో వైభవంగా శ్రీ సరస్వతి విద్యా మందిర్ 42వ వార్షికోత్సవం





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

స్థానిక శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల (ఎస్ఎస్సి. ఏం హెచ్ ఎస్) 42వ వార్షికోత్సవం మరియు సంఘ యాత్ర శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాబంధ కారిణి, సిబ్బంది మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక శోభతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ (పీఠాధిపతులు, శ్రీ గురు మాదానంద సరస్వతి పీఠం) విచ్చేసి విద్యార్థులకు దివ్య సందేశాన్ని అందించారు. విద్యతో పాటు సంస్కారం, దేశభక్తి అవసరమని ఆయన బోధించారు. కార్యక్రమానికి ఎస్.ఎస్.వి.పి. జిల్లా అధ్యక్షులు డా. శ్యామ్ సుందర్ రావు అధ్యక్షత వహించారు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు:

# విద్యార్థులకు సన్మానం







**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి.**

లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాల కు చెందిన రాష్ట్ర,జాతీయ స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులకు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఆంధ్రయ్య పాల్గొన్నారు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ మాట్లాడుతూ క్రీడలు మానసికస్థితి మెరుగుపరచుకోవడమే కాకుండా శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి అలాగే మానవ సంబంధాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ ఉంటే రాబోయే కాలంలో మరిన్ని క్రీడలలో పాల్గొని స్కూల్కే కాకుండా గ్రామానికి మండలానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావలని కోరుతూ లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమే ల గంగాధర్ కోశాధికారి తెడ్డు రమేష్ బద్దం రాజశేఖర్ చింత ప్రదీప్ సుంకరి విజయ్ గుండోజి రవీందర్ సింగరి రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయులు సాయన్న పీఈటీలు పిడి లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఉప్లూర్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ప్రారంభం.



కమ్మర్ పల్లి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి



కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో నూతనంగా కోటిన్నర రూపాయల 8వ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ను నిజామాబాద్ జిల్లా ఎస్ ఈ రాజేశ్వర్ రావు, డిఇ రఘు.సర్పంచ్ ఏనుగందుల శైలేందర్,గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాల గణపతి చేతుల మీదుగా పూజలు నిర్వహించి ప్రారంభం చేయడం జరిగింది,ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ ఈ రాజేశ్వర్ రావు సర్ మాట్లాడుతూ ఉప్లూర్ మేజర్ గ్రామ పంచాయతీ మరియు వ్యవసాయ మరియు వ్యాపార వాణిజ్య గృహ అవసరాల పనులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండాలని 8వ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ అడగగానే మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు, అలాగే ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ నేను సర్పంచ్ ఐన వెంటనే గ్రామంలో రానున్న రోజుల్లో ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండాలంటే 8వ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ అవసరమని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డీ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి,ప్రభుత్వం ద్వారా 8వ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ను మంజూరు చేయడం జరిగింది,8వ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయించిన ముత్యాల సునీల్ అన్నా గారికి,విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు ఎస్ ఈ రాజేశ్వర్ రావు కి నా మరియు మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

ఈ కార్యక్రమంలో డి ఈ రఘు ,ఏఈ అన్నయ్య,కృష్ణకాంత్, నాగభూషణం ,రాజేశ్వర్ రావు,లైన్ మెన్ శ్రీకాంత్ ,ఆపరేటర్ శివ ,రాజేందర్,గ్రామ కమిటీ సభ్యులు సుంకరి విజయ్, అవారి సతీష్,బద్దం సురేష్,కొమ్ముల నవిన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్,యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు నరేందర్ తదితరు

# ఉదారత భావం చూపిన ఏసీపీ




ఆర్మూర్,పిబ్రవరి18(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి,మంచి స్వభావం తో ఆయన ఆఫిస్ నందు గాంధీదెయ్యావాది అయినా అబ్దుల్ హుసైన్ ఆటో డ్రైవర్ ప్రజలకు చేస్తూన్నా సేవలకు అతనిని సత్కారించి శాలువా కప్పి ప్రోత్సాహం కింద 5 వేల రూపాయల సహాయం అందించారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ ప్రతినిధి, ప్రజజ్యోతి,ఫిబ్రవరి 18 :**

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏమాత్రం సహించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా మన ఇసుక వాహనం (ఆన్‌లైన్) బుకింగ్ విధానం ద్వారా మాత్రమే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ వే బిల్లులు లేదా అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్ పర్మిట్‌లు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఇటీవల సాలూర మండలంలో రెండు అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడిన ఘటనలను తీవ్రంగా పరిగణించి, సంబంధిత తహసీల్దార్ కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినచో సంబంధిత తహసీల్దార్, పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు సహకరించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమార్కులకు సహకరించినా కఠిన చర్యలు చేపడతామని కరాఖండిగా తేల్చి చెప్పారు.

# నేటి నుంచే తారా వీహ్ నమాజ్... మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు





నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 18 (ప్రజా జ్యోతి)

ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మసీదులు ఆధ్యాత్మిక వాతావరణంతో ముస్తాబవుతున్నాయి. ఉపవాస దీక్షలకు సిద్ధమవుతున్న భక్తులు ప్రార్థనలు, ఖురాన్ పారాయణం, దానధర్మాల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ రోజు నుంచే రాత్రి తారా వీహ్ నమాజ్ నిర్వహించేందుకు మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.

మసీదుల ప్రాంగణాల్లో శుభ్రపరిచే పనులు చేపట్టడంతో పాటు లైటింగ్, తాగునీరు, వుజూ సౌకర్యాలు కల్పిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా రంజాన్ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు మత పెద్దలు కృషి చేస్తున్నారు.

చంద్ర దర్శనంపై ఆధారపడి భారత్‌లో ఫిబ్రవరి 19, 2026న రంజాన్ ప్రారంభం కానుందని మతపెద్దలు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో, ముఖ్యంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో చంద్రుడు సాధారణంగా ఒక రోజు ముందుగా కనిపించే అవకాశం ఉండడంతో అక్కడి నిర్ణయాల ప్రకారం18 తేదీల ప్రారంభమయ్యింది.

ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెలగా గుర్తింపు పొందిన రంజాన్ మాసాన్ని ఖురాన్ అవతరించిన నెలగా భావిస్తారు. ఉదయం సెహ్రీ నుంచి సాయంత్రం ఇఫ్తార్ వరకు ఉపవాసం (సామ్) పాటించడం, ఐదు వేళలా నమాజులు చేయడం, ఖురాన్ పారాయణం, దానధర్మాలు చేయడం ఈ మాసపు ప్రధాన లక్షణాలు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ జక్రాన్‌పల్లి మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్, మోపాల్ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ హామిద్, సిరికొండ మండల అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్ మాట్లాడుతూ... ఈసారి రంజాన్ ఫిబ్రవరి నెలలో రావడం వల్ల చలికాల వాతావరణం అనుకూలంగా ఉండి ఉపవాస దీక్షలు సులభంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధి, సహనశీలత, సేవా భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు.

మొత్తంగా పవిత్ర రంజాన్ ఆరంభంతో ముస్లిం సోదరులు భక్తి, శ్రద్ధలతో ఉపవాసాలు ఆచరిస్తూ సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సద్భావన పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నారు.

## న్యావనంది చౌరస్తా వద్ద బైక్‌ల ఢీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు... ఒకరి పరిస్థితి విషమం

నిజామాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం పరిధిలోని న్యావనంది చౌరస్తా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... మైలారం గ్రామానికి చెందిన అన్వేష్, జగదాంబ తాండాకు చెందిన మోతీలాల్ తమ తమ బైక్‌లపై ప్రయాణిస్తుండగా చౌరస్తా వద్ద ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఢీకొన్న ప్రభావంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడున్న స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.



## సర్పంచ్, వార్డు మెంబర్ కు ఆటో యూనియన్ సభ్యుల సన్మానం

**కమ్మర్ పల్లి, పిబ్రవరి 18, ప్రజా జ్యోతి.**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కమ్మర్ పల్లి మండలం ఆర్ ఆర్ నగర్ గ్రామానికి సర్పంచ్ గా గెలిచినా తాయిదా సాయన్న, తాళ్ళ రాంపూర్ లో వార్డు మెంబర్ గా గెలిచినా డిప్ రాజేందర్ ను తాళ్ళ రాంపూర్ ఆటో యూనియన్ సభ్యులు బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. తమ ఆటో యూనియన్ లో ఉండి ఆటో నడిపించుకుంటూ ప్రజ సేవలో ఉండడం వలన తమ యూనియన్ కు సంబందించిన సాయన్న సర్పంచ్ గా, రాజేందర్ వార్డు మెంబర్ గా గెలుపొందడం చాలా సంతోషం కరమని, రెండు గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ కరీం, గురువయ్య, రాజన్న, వెంకటేష్, నితిన్, మౌలానా, సాయి కృష్ణ, రమేష్ యాదవ్, తదితరులు, పాల్గొన్నారు.

